క్లుప్తంగా

గ్రూప్‌-1లో రాష్ట్ర స్థాయి ర్యాంకర్‌కు సన్మానం



రాష్ట్ర స్థాయిలో ర్యాంక్‌ సాధించిన నరేష్‌ను సన్మానిస్తున్న డీసీపీ ఎగ్గడి భాస్కర్‌

అర్వపల్లి : మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మాండ్ర నరేష్‌ గ్రూప్‌–1 ఫలితాల్లో 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 290వ ర్యాంక్‌ సాధించాడు. అతడిని సోమవారం మంచిర్యాల డీసీపీ, ఐపీఎస్‌ అధికారి ఎగ్గడి భాస్కర్‌ హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. గ్రామానికి మంచి పేరు తెచ్చిన నరేష్‌ను అభినందించారు. సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్‌ జాల నర్సయ్య, గ్రామస్తులు జాల శ్రవణ్‌, తేలు సైదులు, మాండ్ర రమేష్‌, మాండ్ర సత్య, గోవింద్‌ ఉన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : వరుస సెలవులు రావడంతో సోమవారం తిమ్మాపురంలోని సూర్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఉగాది పండుగకు పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన వారు సూర్యక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, అర్చకులు క్షేత్ర విశిష్టతను భక్తులకు తెలియజేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు

చివ్వెంల : ఉండ్రుగొండలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గ్రామానికి చెందిన దాసరి నగేష్‌, వైస్‌ చైర్మన్‌గా చింతల ముత్తిరాజు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు వెంకన్న, కోశాధికారిగా పల్లేటి జనార్దన్‌, ఆర్గనైజింగ్‌ సెక్రటరీగా దగ్గరబోయిన శంకర్‌, కార్యవర్గ సభ్యులుగా గుడిసె భిక్షం, గుండు యాదగిరి, దోసేటి పిచ్చయ్య, చిలుముల సైదులు, గుండెబోయిన ముత్తయ్య, గుడిసె యల్లయ్య, చింతల జానయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన నాగరాజు, దోనేటి కార్తిక్‌, దాసరి లింగయ్య, అంబటి సైదులు, మెడబోయిన రామయ్య, పల్లేటి వీరబ్రహ్మం, బిట్టు రాంబాబు, ఇంకూరి తిరుమలి, గుడిసె లింగయ్య, తొడుసు ప్రశాంత్‌, గోవర్ధన్‌, రంజిత్‌, యల్లయ్య, సైదులు, ముత్తయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత



అన్నారంలో వృద్ధురాలికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న సొసైటీ సభ్యులు

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు మిట్టగడుపుల రాములమ్మకు శారద సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు, 50కేజీల బియ్యం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కోశాధికారి రెడ్డబోయిన నాగరాజు మాట్లాడారు. శారద సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలో ముమ్ముందు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌ బాలె కమలాకర్‌, మేడ్డుల సుధాకర్‌, బింగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేనూ డ్రైవింగ్‌ చేస్తా..!



అర్వపల్లి : నేనూ ట్రాక్టర్‌ నడుపుతా అన్నట్టుగా ఓ వానరం ఎంచక్కా.. డ్రైవర్‌ సీట్లో కూర్చొని స్టీరింగ్‌ పట్టేసింది. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం కొత్తగూడెం గ్రామంలోని ఓ వీధిలో నిలిపిన ట్రాక్టర్‌పైకి ఎక్కిన ఓ కోతి ఏకంగా డ్రైవర్‌ సీట్లో కూర్చొని స్టీరింగ్‌ తిప్పుతూ కొద్దిసేపు సరదాగా గడిపింది. స్థానికులను చూసిన ఆ కోతి వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయింది.

భక్తిశ్రద్ధలతో రంజాన్‌ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో సోమవారం రంజాన్‌ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్‌



తిరుమలగిరిలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు





సూర్యాపేటలోని గాంధీనగర్‌ వద్ద ఉన్న ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పెన్‌పహాడ్‌ : అనంతారంలో..



సూర్యాపేటలోని ఈద్గా వద్ద వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



నాగారం : శాంతినగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నూతనకల్‌లో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



అర్వపల్లి శివారులోని ఈద్గాలో..



పెన్‌పహాడ్‌ : దోసపహాడ్‌లో..



ఆత్మకూర్‌(ఎస్‌) : ఏనుబాములలో..



తుంగతుర్తిలోని ఈద్గాలో..

చెరువు కాదది.. మురుగు!



అంజనాపురీ కాలనీలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీరు

సూర్యాపేటటౌన్‌ : సూర్యాపేట పట్టణంలో పలు చోట్ల పారిశుద్ధ్య సమస్య తాండవిస్తోంది. మురుగు కాలువలు సరిగా లేకపోవడం, మున్సిపల్‌ సిబ్బంది చెత్తాచెదారం రోజు రోజు తొలగించకుండా వదిలేస్తుండడంతో కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కువవుతున్నాయి. పట్టణంలోని అంజనాపురి కాలనీలో ప్రధాన రహదారి వెంట ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో మురుగు నీరు చేరి చెరువును తలపిస్తోంది. కాలువలు సక్రమంగా లేక ఈ నీరు ఇళ్ల మధ్యే నిలుస్తోందని కాలనీవాసులు చెబుతున్నారు. ఈ మురుగు నీటిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది ఇళ్లలోకి చేరుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇళ్ల మధ్య మురుగు నీరు నిలువకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చర్చలు సఫలం.. విధుల్లోకి కార్మికులు



సమావేశంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, తదితరులు

సూర్యాపేట అర్బన్‌ : జిల్లా కేంద్రంలోని హిందుస్థాన్‌ పెట్రోలియం కార్పొరేషన్‌ లిమిటెడ్‌ యాజమాన్యంతో ట్రాన్స్‌పోర్ట్‌ ట్యాంకర్స్‌ డ్రైవర్స్‌ అండ్‌ వర్కర్స్‌ యూనియన్‌ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు సోమవారం జరిపిన చర్చలు సఫలమయ్యాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నెల రోజుల క్రితం విధుల నుంచి తొలగించిన కార్మికులను యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకుందని తెలిపారు. ఈ చర్చల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌, జిల్లా గౌరవ సలహాదారులు చామల అశోక్‌, జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌, రాజారాం, సుధాకర్‌రెడ్డి, రెమిడాల రాజు, రాఘవరెడ్డి, ఇందిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ట్రస్ట్‌ను విస్తరించాలి



వినతిపత్రం ఇస్తున్న పట్టణ ఆర్యవైశ్యులు

తాళ్లగడ్డ : శ్రీ వాసవీమాత ఆలయ అభివృద్ధికి ఉన్న ట్రస్టును మరింత విస్తరించాలని కోరుతూ సోమవారం సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్యులు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు సింగిరికొండ సురేందర్‌, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మిరియాల సుధాకర్‌, ఈగ దయాకర్‌ గుప్తా, రుద్రంగి రవి శశి మాట్లాడారు. సూర్యాపేట ఆర్యవైశ్యుల జనాభా పెరిగినందున, ఇప్పుడు ఉన్న శ్రీ వాసవీ మాత దేవాలయ ట్రస్టును 102 మందితో విస్తరించి, అందరికీ సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్య వైశ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, మిరియాల వెంకటేశ్వర్లు, పైడిమర్రి కేశవులు, కందిబండ చంద్రశేఖర్‌, బెలిదే అంజయ్య, మిట్టపల్లి రమేష్‌ గజ్జల మురళి, గొడిశాల శంకర్‌, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి



క్యాంపు ర్యాలీలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్‌ విద్యార్థులు

సూర్యాపేటటౌన్‌ : ప్రతి విద్యార్థి సేవాగుణం అలవర్చుకోవాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ వెంకటేశులు అన్నారు. సోమవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌ వన్‌ అండ్‌ టు ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎన్‌ఎస్‌ఎస్‌ క్యాంప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రామంలోని ప్రజలకు నీటి పొదుపుపై, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అంటువ్యాధుల నివారణకు దోహదపడుతుందని, చెట్లను నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యత పెరుగుతుందని, దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామస్తులను చైతన్యవంతులను చేసి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం ఆఫీసర్స్‌ మధు, సజన, విద్యార్థులు శ్రీవల్లి, భార్గవి, శేఖర్‌, దీపక్‌, భాను ప్రసాద్‌ పాల్గొన్నారు.

నియంత పోకడలకు వ్యతిరేకంగా పోరాడుదాం



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

సూర్యాపేట అర్బన్‌ : హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ విద్యార్థుల పట్ల నియంతలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్‌ కుమార్‌ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన సూర్యాపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వందలాది ఎకరాల హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఆదివారం యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేస్తూ అరెస్ట్‌ చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు వంటికొమ్ము నగేష్‌, మాతంగి విజయ్‌, అరుణ్‌, నితిన్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ మృతి తీరనిలోటు

నూతనకల్‌ : మండల పరిధిలోని తాళ్లసింగారం సీపీఎం సీనియర్‌ నాయకుడు గంజి నారాయణ మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నారాయణ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి నారాయణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, బత్తుల జనార్దన్‌, బొజ్జ శ్రీనివాస్‌, తూడి దేవిరెడ్డి, బత్తుల తిరుమలేష్‌ పాల్గొన్నారు.

వృషభ వాహనంపై ఏకాంబేశ్వరస్వామి ఊరేగింపు

నాగారం : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆదివారం రాత్రి ఏకాంబేశ్వర స్వామి విగ్రహాన్ని భక్తులు వృషభ వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో 'ఇందిరమ్మ కాలనీ'



చెత్తాచెదారంతో పూడిన డ్రెయినేజీ

సూర్యాపేట అర్బన్‌ : ఇందిరమ్మ కాలనీ ఫేస్‌ వన్‌లో పలు రకాల సమస్యలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాలువల్లో పూడిక సకాలంలో తీయకపోవడంతో గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు ఉధృతంగా వ్యాప్తి చెంది ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. అయితే అండర్‌ గ్రౌండ్‌ డ్రెయినేజీ పేరుతో రోడ్డు మధ్యలో అక్కడక్కడ గుంతలు తవ్వి పూర్తిచేయకుండా వదిలేశారు. ఇటు మురుగు కాలువలు తీయక, అటు అండర్‌ గ్రౌండ్‌ డ్రెయినేజీని పూర్తి చేయకపోవడంతో కాలనీలో పారిశుద్ధ్య సమస్య తలెత్తి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే పాత ఎస్పీ ఆఫీస్‌ పక్కన ఉన్న రోడ్డులో వీధిలైట్లు పూర్తిగా వెలగక అటుగా వెళ్తున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి తమ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్‌ కమిషనర్‌ శ్రీనివాస్‌ను వివరణ కోరగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయినేజీల్లో పూడిక తీయిస్తామని, మెటీరియల్‌ రాగానే వీధి లైట్లు రిపేర్‌ చేయిస్తామని తెలిపారు.

పారిశుద్ధ్య లోపం.. ప్రజలకు శాపం



చంద్రన్నపేటలోని సాయిబాబా ఆలయం సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం



సీతారాంపురంలో..

తాళ్లగడ్డ : సూర్యాపేట పట్టణంలోని చంద్రన్నపేటలోని సాయిబాబా గుడి ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్య నెలకొంది. గుడికి సమీపంలోనే చెత్తా చెదారం పేరుకుపోతుండడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇక్కడ మాత్రమే కాదు నగరంలో చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ప్రజలు తెలుపుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేసేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ శానిటేషన్‌ అధికారిని వివరణ కోరగా వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేయిస్తామని అన్నారు.

వక్ఫ్‌ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన



నాగారం : నిరసన తెలుపుతున్న ముస్లింలు

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసువచ్చిన వక్ఫ్‌ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం అర్వపల్లి శివారులోని ఈద్గా వద్ద ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బిల్లు వక్ఫ్‌ సంస్థలను దెబ్బతీసేదిగా ఉందని చెప్పారు. వక్ఫ్‌ పరిరక్షణకు ముస్లింలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హబీబ్‌రెహమాన్‌, నజీర్‌, రషీద్‌, నిజాముద్దీన్‌, హమీద్‌, జహంగీర్‌, యాకూబ్‌, మస్తాన్‌, మౌలానా, ఫజల్‌, ముజీబ్‌, సయ్యద్‌, సమీర్‌తో పాటు వివిధ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం శాంతినగర్‌ గ్రామంలో ముస్లింలు చేతులకు నల్లబ్యాడ్జీలు ధరించి ఈద్గా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే వలీ, బుడేన్‌, ఖాసీం, జాన్‌పాషా, అక్బర్‌ పాషా, అక్బర్‌, అఫ్సర్‌ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



మాచిరెడ్డిపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

నాగారం : నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు మాద మల్లయ్య సతీమణి మాద నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో స్థానిక కాంగ్రెస్‌ పార్టీ నాయకులు సోమవారం మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.32,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు పసుపులేటి వెంకట్‌రెడ్డి, వడ్డే యాదగిరి, శీల కృష్ణమూర్తి, మటగజం అంజయ్య, శీల లింగమల్లు, పిన్నమరెడ్డి సోమిరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



అనంతారం గ్రామ శివారులో ఉన్న మూలమలుపు



సింగారెడ్డిపాలెం గ్రామ శివారులో..

- సూచిక బోర్డులు ఏర్పాటు చేయించాలని కోరుతున్న ప్రయాణికులు

పెన్‌పహాడ్‌ : మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు మూలమలుపులతో ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడి గాయాలపాలవుతున్నారు. పెన్‌పహాడ్‌ మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామ శివారులో ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి మూలమలుపుతోపాటు పక్కనే చెరువు ఉండడంతో ప్రమాదకరంగా మారింది. అనంతారం గ్రామ శివారులో బీటీ రోడ్డు మూలమలుపులతో ప్రమాదకరంగా ఉంది. దీంతో వాహనదారులు భయాందళనకు గురవుతున్నారు. అనాజిపురం నుంచి అనంతారం వెళ్లే బీటీ రోడ్డు అనేక మలుపులు కలిగి ఉంది. వీటితోపాటు పలు గ్రామాల్లోని బీటీ రోడ్లు మూలమలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయించాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్లను పరిశీలిస్తాం



పెన్‌పహాడ్‌ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లను పరిశీలిస్తాం. ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

– శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్‌, ఏఈ


పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వెంపటి జెడ్పీహెచ్‌ఎస్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి జెడ్పీహెచ్‌ఎస్‌లో 1990–91 టెన్త్‌ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుజ్జ నరేందర్‌, అబ్బగాని ఎల్లయ్య, కొంగద్దుల నాగయ్య, భిక్షం, రమేష్‌, శోభారాణి, వనిజ, ఈశ్వరమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి చేయూత



కావ్యకు నగదు అందజేస్తున్న తోటి స్నేహితులు

నూతనకల్‌ : యడవెల్లి గ్రామానికి చెందిన కావ్య భర్త పర్వనబోయిన కిరణ్‌ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కావ్య స్నేహితులు, జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల 2018–19 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌ విద్యార్థులు సోమవారం ఆమెకు రూ. 28వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు శివసాయి, గోవర్ధన్‌, మనీషా, గణేష్‌, కావ్య, పవన్‌, సందీప్‌, ప్రవీణ్‌ తదితరులు పాల్గొన్నారు.